# శ్రీ కృష్ణ దేవరాయ విజయం

## (చారిత్రక నాటకం)

సి.యస్.రావు

నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రాష్ట్ర సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక మండలి

# శ్రీ కృష్ణ దేవరాయ విజయం

## (చారిత్రక నాటకం)

రచన :

**సి.యస్.రావు**

**నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**రాష్ట్ర సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక మండలి**

# శ్రీ కృష్ణ దేవరాయ విజయం

## (చారిత్రక నాటకం

రచన :

**సి. యస్. రావు**

ప్రకాశకులు :

**సాంస్కృతికశాఖ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాద్.

ప్రతులు : 5000

ముద్రణ :
శ్రీ విజయదుర్గా ప్రింటర్స్,
హైదరాబాదు



# కవి పరిచయం

## సి.యస్.రావు, ఎమ్.ఎ.బి.యిడి.

| | |
|---|---|
| **పూర్తిపేరు** | **: చింతపెంట సత్యనారాయణ రావు** |
| పుట్టిన తేది | : 20-12-1935 |
| అమ్మ, నాన్న | : సత్యవతి, రామారావు |
| ఇల్లాలు | : సూర్యమణి |
| పుట్టిన ఊరు | : ద్రాక్షారామం (తూర్పుగోదావరి జిల్లా) |
| పెరిగిన ఊరు | : మాధవనాయుడు పాలెం (తూర్పుగోదావరి జిల్లా) |
| వృత్తి | : రైటైర్డ్ లెక్చరర్ - ప్రస్తుతం కరస్పాండెంట్, గీతాంజలి హైస్కూల్, అశోక్ నగర్, హైదరాబాద్. |
| వ్యాపకం | : చదవడం, చూడడం, వినడం, తక్కువ రాయడం |
| రచనలు | : 80 కథలు, 18 నవలలు, 25 నాటికలు, 25 నాటకాలు, 15 టి.వి. సీరియల్స్, దాదాపు 10 సినిమాలు, మరికొన్ని వ్యాసాలు. |
| పురస్కారాలు బహుమతులు | : ఆంధ్రజ్యోతి నవలా ప్రియదర్శిని పోటీలో ఉత్తమ నవల - 'ప్రశ్న' కథకు చక్రపాణి అవార్డు - 'అమ్మ కావాలి' నవలకు చక్రపాణి అవార్డు - 'ప్రాణం ఖరీదు' సినిమాకు కళాసాగర్ అవార్డు - 'ఊరుమ్మడి బ్రతుకులు' సినిమాకు బెస్ట్ రీజనల్ ఫిల్మ్ అవార్డు-ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి అవార్డు 'ఊరుమ్మడి బ్రతుకులు' కు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఉత్తమ నాటక అవార్డు - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ నాటక రచయిత బహుమతి- 'మళ్ళీ ఎప్పుడొస్తారు?' నాటికకి ఉత్తమ రచనగా నంది అవార్డు - 'డామిట్ కథ అడ్డం తిరిగింది' టివి సీరియల్‌కు ఉత్తమ కథగా నంది అవార్డు - ఆంధ్రప్రదేశ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి నాటక రచయితగా కందుకూరి వీరేశలింగం స్మారక పురస్కారం - నిజామాబాద్ శ్రీ నటరాజ కళానిలయం వారి నుండి భమిడిపాటి రాధాకృష్ణ స్మారక పురస్కారం - 'విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు' టీ.వి. సీరియల్‌కు ఉత్తమ సంభాషణా రచయితగా ఆంధ్రప్రదేశ్ నంది అవార్డు - గురజాడ విశిష్ట సాహితీ పురస్కారం (నాటకం) - రంగస్థల నటుడు - మచ్చుకు నాలుగైదు సినిమాలలో నటుడు - 22వ ఏట నుండి 27వ సంవత్సరము దాకా తన ఊరికి సర్పంచి - ఇంకా ఎన్నో...... |

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ థియేటర్, హైదరాబాద్ సమర్పిస్తున్న

# శ్రీ కృష్ణ దేవరాయ విజయం

## (చారిత్రక నాటకం)

రచన : సి.యస్.రావు — దర్శకత్వం : శ్రీ దీక్షిత్ డి.యస్.

ఈ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు, సాంకేతిక నిపుణులు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ ఉత్తేజ్ | - కృష్ణదేవరాయలు |
| 2. | శ్రీ పి.విజయ్‌కుమార్ | - తిమ్మరసు |
| 3. | శ్రీ చందు భాస్కర్ | - అల్లసాని పెద్దన |
| 4. | శ్రీ మారంరాజు రామచంద్రరావు | - హరిహర రాయలు |
| 5 | శ్రీ డా॥ హరిశ్చంద్ర | - బుక్కరాయలు |
| 6. | శ్రీమతి సురభి జమునారాయలు | - దేవరాయలు తల్లి |
| 7. | శ్రీ తేజోమూర్తుల మురళీధర్ | - విద్యారణ్య స్వామి |
| 8. | శ్రీ వి.అభిరామ్ నాయుడు | - సాయణుడు |
| 9. | శ్రీ సమైఖ్య భారతి సత్యనారాయణ | |
| 10. | శ్రీ ఎం.ఎస్.చౌదరి | |
| 11. | శ్రీ పి.గిరిధర్ | |
| 12. | శ్రీ రవికుమార్ | |
| 13. | శ్రీ కుమార్ తేజ | |
| 14. | శ్రీ వాసుదేవరావ్ | |
| 15. | శ్రీపెద్దిరాజు | |
| 16. | శ్రీ కుమార్ రాజా | |
| 17. | శ్రీ లక్ష్మణ్ | |
| 18. | శ్రీ సోమయ్య | |
| 19. | శ్రీ నాగరాజు | |
| 20. | శ్రీ మోహన్ | |
| 21. | శ్రీ ప్రేమ్‌కుమార్ | |
| 22. | శ్రీ ప్రవీణ్‌కుమార్ | |
| 23. | శ్రీ సాయి | |

**అనుబంధ పాత్రలు మరియు సహాయకులు**

24. శ్రీ అక్కినేని గురుకుల అభినయ విద్యాలయమ్ కళాకారులు

సంగీతం

25. బైరాపట్నం యజ్ఞనారాయణ

దృశ్యబంధ నిర్మాణము

26. శ్రీ మద్దిగుంట వెంకటేశ్వరరావు

ఆహార్యం

27. శ్రీ పరమేష్

ధర్శకత్వ శాఖ

28. శ్రీ కారుమూరు శీతారామయ్య
29. శ్రీ శ్రీధర దీక్షిత్
30. శ్రీ ఎం.ఎస్.చౌదరి
31. శ్రీ తేజోమూర్తుల మురళీధర్

# శ్రీ కృష్ణ దేవరాయ విజయం

**రచన : సి.యస్.రావు**

**దర్శకత్వం : దీక్షిత్ డి.యస్.**

శ్రీకృష్ణదేవరాయ 500వ పట్టాభిషేక దినోత్సవ సందర్భంగా పెనుగొండలో ప్రదర్శించబడిన చారిత్రాత్మక నాటకం.

# జయహో కృష్ణ దేవరాయ

## మొదటి రంగం

అడవిలో ప్రశాంత ఆశ్రమ వాతావరణం. విద్యారణ్యస్వామి కాస్త ఎత్తైన అరుగుమీద ధ్యానంతో వుంటారు. "ఓం"కార నాదం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. పక్షుల కిలకిలరావాలు వినిపిస్తూ వుంటాయి. విద్యారణ్య స్వామి వారి శిష్యుడు 'సాయణుడు' ముని కుమారుని వేషంలో ఉంటాడు. చెట్టు కొమ్మలతో కట్టిన చీపురుతో పరిసరాలను శుభ్రం చేసి, ఆకులో పుష్పాలను తెచ్చి స్వామివారి ముందు ఉంచుతాడు. అప్పటి దాకా పరుగులాంటి నడకతో వస్తున్న ఇద్దరు వ్యక్తులు– "హరిహరరాయలు బుక్కరాయలు" విద్యారణ్యస్వామి వారిని చూసి ఆగిపోతారు. ఆయన తేజస్సుకు ముగ్ధులై అనుకోకుండానే ఆయనకు నమస్కరిస్తారు. 'సాయణుడు' వారిని చూసి వారికి చేరువగా వెళ్ళి

సాయణుడు : (లోగొంతుతో) చూడటానికి రాకుమారులుగా అగుపిస్తున్నారు. అడవికి వచ్చారు, వేటకా?

హరిహర : (మామూలు స్వరంతో మాట్లాడబోగా సాయణుడు వారించగా) వేటకు కాదు. శత్రువులు వెంటాడుతుంటే తప్పించుకుని

వచ్చాం.

బుక్కరాయలు : ఈ స్వామివారెవరు?

సాయణుడు : వారు "విద్యారణ్యస్వామి" వారు "జ్ఞానేంద్ర సరస్వతుల" వారి దగ్గర దీక్ష స్వీకరించారు. వారి ఆజ్ఞ మేరకు 'కాశీ'ని దర్శించారు. కాశీ పట్టణంలో చిరంజీవులు అయిన ''వ్యాసమహార్షుల'' వారిని గుర్తించి ప్రణమిల్లారు. పూర్వ జన్మ సుకృతం వల్ల వ్యాసుల వారు "విద్యారణ్యా! జ్ఞానేంద్ర సరస్వతి శిష్యుడవు కదా!" అని పలుకరించగా వారికి సాష్టాంగ నమస్కారం చేసి వ్యాస మహర్షికే ప్రియ శిష్యుడైన మహనీయుడు ఈ విద్యారణ్య స్వామి వారు వారి వద్ద మంత్రోపదేశాన్ని పొంది మానవ కల్యాణ లక్ష్యంతో ఇలా దీక్షలో ఉన్నారు.

బుక్కరాయలు : ఈ దీక్ష మోక్షం కోసం కాదా?

సాయణుడు : "మానవ సేవయే మాధవ సేవ" అని నమ్మిన వారికి మానవులలోనే మాధవుడు అగుపిస్తాడు కదా! మాధవ సేవ మోక్ష సాధనే కదా!

హరిహర : మీరూ మహనీయులుగానే అగుపిస్తున్నారు

సాయణుడు : నేను స్వామి వారి శిష్యుణ్ణి. వారి అనుగ్రహపాత్రుడినైన ధన్యుణ్ణి.

(విద్యారణ్య స్వామి కళ్ళు తెరచి, హరిహర,

బుక్కరాయలను చూసి చిరునవ్వుతో)

విద్యారణ్య : హరిహర రాయలు, బుక్కరాయలు! శత్రు సైన్యాలకు భయపడి అడవి దారి పట్టారా? (హరిహర రాయలు, బుక్కరాయలు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని తమ పేర్లను చెప్పినందుకు ఆశ్చర్యంతో, భక్తితో విద్యారణ్య స్వామి వారికి సాష్టాంగ నమస్కారం చేసి)

హరిహర : మీరు మహా తేజోమూర్తులు సర్వజ్ఞులు, త్రికాలజ్ఞులు

బుక్కరాయలు : మీ దర్శన భాగ్యంతో మాకు రక్షణ లభించింది. మనసు కుదుట పడింది. శత్రు బలాల వీర విహారాన్ని తట్టుకోలేక పట్టణాన్ని వదిలి అడవికి చేరాం స్వామీ! అన్యథా శరణం నాస్తి.

విద్యారణ్య : మీరంత బలహీనులా?

హరిహర : రిపుల సైనిక బలంతో పోలిస్తే బలహీనులమే స్వామీ!

విద్యారణ్య : బలమన్నది సంకల్ప సిద్ధితో లభిస్తుంది. నీవు బలవంతుడవు కావాలని సంకల్పిస్తే బలవంతుడివే అవుతావు. విజయం సంకల్పంతో సాధ్యం కానీ సంఖ్యా బలంతో కాదు.

(ఈ మాటలు విద్యారణ్యస్వామి అన్న మరుక్షణంలో రెండు వేట కుక్కలు

మొరుగుతూ ఆశ్రమం వైపు పరిగెత్తుకుంటూ వస్తూ ఉంటాయి. వాటి వెనుక నుంచి 2 కుందేళ్ళు తరుముతూ ఉంటాయి. సాయణుడు అది చూసి చిన్నగా నవ్వాడు. విద్యారణ్యస్వామి చిరునవ్వు నవ్వాడు.

బుక్కరాయలు : (ఆశ్చర్యంతో) ఇది యేమి చిత్రం స్వామీ! వేటకుక్కలను కుందేళ్ళు వేటాడడమా? కుందేళ్ళకు దడిసి వేటకుక్కలు పారిపోవడమా?

విద్యారణ్య : (ఒక్క క్షణం కళ్ళు మూసుకుని)
ఇది ఈ స్థల మహత్యం. ఈ గడ్డపై పుట్టిన కుందేళ్ళు కూడా వేట కుక్కలను వేటాడ గలవు. ఇది రామాయణ కాలం నాడు ఈ స్థలానికి లభించిన శ్రీరామరక్ష.
(ఆనంద, ఆశ్చర్య, సంభ్రమాలతో విద్యారణ్య స్వామికి నమస్కరిస్తూ, నిలబడి ఉన్న హరిహర, బుక్క రాయలను దీవిస్తూ విద్యారణ్య స్వామి లేచి నిలబడి)

విద్యారణ్య : మీకు విద్యానగర రాజ్య స్థాపనకు స్థలం నిర్ణయమైంది. ఇక సంకల్ప సిద్ధిని పెంపొందించుకొని రాజ్య స్థాపనకు సిద్ధం కండి.

హరిహర : (చేతులు జోడించి) రాజ్యస్థాపన అంత తేలికా స్వామీ! కట్టు బట్టలు, వెంట ఒక ఖడ్గము

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1722**

*** * ***

**Read other books by C. S. Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=C.+S.+Rao&id=640**